RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | మంగళవారం 19 నవంబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 190 | పేజీలు: 4 | వెల: రూ.5/-



## నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

ఇదో మైలురాయి కానుందన్న మంత్రులు

2లో..




### మహారాష్ట్ర, జార్ఖండ్‌లో

## ముగిసిన ప్రచార హోరు

**జోరుగా ప్రచారం నిర్వహించిన కూటమి నేతలు**

**దుమారం రేపిన పత్రికా ప్రకటనలు**

**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు):** మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ప్రచార హోరు ముగిసింది. గత కొద్దిరోజులుగా నాయకులు ప్రచారాన్ని హోరెత్తించారు. రాత్రి, పగలు తేడా లేకుండా అభ్యర్థులంతా ఓటర్లను దర్శనం చేసుకున్నారు. ఇక ప్రధాని మోడీ దగ్గర నుంచి కేంద్రమంత్రులు వరకు ప్రచారం నిర్వహించారు. అలాగే రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, ఇండియా కూటమిలోని ముఖ్యనాయకులంతా ప్రచారం చేపట్టారు. ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి నేతలంతా పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. మాటల తూటాలు పేల్చుకున్నారు. సోమవారంతో ప్రచారం ముగిసింది. ఇక పోలింగ్ మిగిలి ఉంది. ఇక చివరి రోజు పేపర్లలో వచ్చిన ప్రకటనలు కాకరేపాయి. కర్ణాటక ప్రభుత్వ పథకాలపై ఎన్డీఏ కూటమి ప్రకటనలు ఇచ్చింది. ఈ ప్రకటనలు చివరి రోజు తీవ్ర దుమారమే రేపాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న గ్యారంటీ పథకాలను మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేసిందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వంజమెత్తారు. మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు. నవంబర్ 20న మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే జార్ఖండ్‌లో నవంబర్ 13న తొలి విడత పోలింగ్ ముగిసింది. చివరి విడత బుధవారం జరగనుంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఫస్ట్ ఫేజ్‌లో 43 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరిగింది. మిగతా స్థానాలకు బుధవారం జరగనుంది. ఇక మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి. రెండు రాష్ట్రాల్లో ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి పోటాపోటీగా తలపడ్డాయి. ఈసారి ప్రజలు ఎవరికి పట్టంకడతారో చూడాలి. మహారాష్ట్రలో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం.. చివరి రోజు మరింత వేడెక్కింది. ప్రత్యర్థుల వైఫల్యాలు ఇవేనంటూ అధికార, విపక్షాలు వార్తాపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల రూపంలో వార్ కొనసాగింది. ఇదే సమయంలో కర్ణాటక పథకాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలను

..మిగతా 2లో

# హైడ్రా కొత్త అవతారం!

**చెరువుల, కుంటల, నాలాల విముక్తి అంటూ.. ఆరంభంలో శూరత్వం..చూపిస్తూ భారీ యంత్రాలతో తాజాగా రోడ్లపై అక్రమ నిర్మాణాలంటూ సామాన్యుల భవనాలను కూలుస్తున్న అత్యాధునిక హైడ్రా జెసిబి మిషన్లు**



ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్రావు హైడ్రా తాజా వార్త

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం రావడం తోనే తెలంగాణ రాష్ట్రంలో అనాథలైన చెరువులను, కుంటలను, నాలాలను ఆదుకుంటామని చెరువులను, కుంటలను, నాలాలను కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన అక్రమ కట్టడాల పై కొరడా జులిపిస్తామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, నిండు శాసన సభ సాక్షిగా గంభీర కంఠంతో తెలంగాణ ప్రజలకు, శాసనసభ సభ్యుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న మాటలు మాటలు మళ్ళీ మళ్ళీ గుర్తుకొస్తున్నాయి. గత కెసిఆర్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో హైదరాబాదు తో సహా తెలంగాణ ప్రాంతంలోని చెరువులు కుంటలు భూ బకాసుర కంబంద హస్తాలలో కూరుకు పోయాయని ఎంతో ఆవేదన తో అసెంబ్లీ లో అన్న మాటలు గిర్రున చెవులలో తిరుగుతున్నాయి. భూ బకాసురుల, భూ కామాంధుల, చర నుండి తెలంగాణ ప్రాంతంలోని చెరువులను కుంటలను, నాళాలను కాపాడడానికి చాలా శక్తివంతమైన స్వతంత్ర ప్రతిపత్తి గల" హైడ్రా ను" ఏర్పాట్లు చేస్తున్నట్లు అసెంబ్లీ లో అన్న మాటలు తెలంగాణ సమాజానికి గుర్తు ఉన్నది..... అన్న విషయము రేవంత్ రెడ్డి సర్కారు గుర్తు పెట్టుకుంటే మంచిది. ఆధరా, బాధరగా తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, హైదరాబాదు తో సహా తెలంగాణ రాష్ట్రంలోని గత కేసిఆర్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమాలకు గురయ్యాయని, అట్టి అక్రమ కట్టడాలను కూకటి వేళ్ళతో పెకిలించి,

..మిగతా 2లో

### ఆ ఇద్దరు తెలంగాణ రాజకీయాలను

## భ్రష్టు పట్టించారు

**కిషన్ రెడ్డి ఫైర్**



**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ వర్క్ షాప్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 35 లక్షల సభ్యత్వం తెలంగాణలో పూర్తి అయిందన్నారు. ఈ నెల చివరి వరకు పోలింగ్ బూత్ కమిటీలు పూర్తి చేయాలన్నారు. సామరస్యంగా సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలని

..మిగతా 3లో



### దళిత రైతుల ఇళ్లపై

## దౌర్జన్యకాండ

**సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?**

**లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు**

**గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు**

**ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**

**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు):** మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల

..మిగతా 2లో

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో చెప్పుల లొల్లి

**పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో చెప్పుల నిషేధం???**

**మహారాష్ట్ర (ప్రభాత సూర్యుడు):** ఈ నెల 20న మహారాష్ట్ర మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. సోమవారం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు, రాజకీయ పార్టీల నాయకుల ఎన్నికల ప్రచారం ముగియనున్నది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహారాష్ట్ర ఎన్నికల అధికారులకు ఓ వింతైన అభ్యర్థన ఎదురైంది. దేశ ప్రజల దృష్టి ఆ అసెంబ్లీ నియోజకవర్గం పై పడనున్నది. మహారాష్ట్రలోని" ధారాశివ" జిల్లా లోని "పరంధా" అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురుదాస్ శంభాజీ కాంబ్లే కు ఎన్నికల అధికారులు "చెప్పులను" ఎన్నికల గుర్తుగా కేటాయించడంతో ఎన్నికల అధికారులకు ఒక వింత అభ్యర్థన ఎదురైంది. గురుదాస్ శంభాజీ కాంబ్లే ఎన్నికల గుర్తుగా చెప్పులను ఎన్నికల అధికారులు నిర్ణయించడంతో ఎన్నికల పోలింగ్ నాడు ఓటును వినియోగించు కోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లు చెప్పులు ధరించి రాకూడదని మహారాష్ట్ర ఎన్నికల అధికారులకు స్వతంత్ర అభ్యర్థి లేఖ రాయడం చర్చనీయాంశం అయింది. చెప్పులు ధరించి పోలింగ్ కేంద్రానికి ఓటర్లు రావడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని, కాబట్టి 200 మీటర్ల




దూరంలో చెప్పులు విడిచి పోలింగ్ కేంద్రంలోని కి ఓటర్లు వచ్చేటట్లు నిబంధన పెట్టాలని ఇండిపెండెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న గురుదాస్ శంభాజీ కాంబ్లే ఎన్నికల అధికారులకు లేఖ రాయడంతో మహారాష్ట్ర ఎన్నికల అధికారులు తికమక పడుతున్నట్లు సమాచారం. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న శంభాజీ కాంబ్లే నియోజకవర్గ ఓటర్లలో అందరికీ తెలిసి పోవడంతో గెలిసే అవకాశాలు కూడా మెండు గా ఉన్నాయని ఓటర్లు గుసగుస పెట్టుకుంటున్నట్లు



**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో పరంధా నియోజకవర్గం నుండి చెప్పుల గుర్తు పై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురుదాస్ శంబాజీ కాంబ్లే**

విశ్వసనీయ సమాచారం. అటుపోయి, ఇటు పోయి గురుదాస్ శంభాజీ కాంబ్లే ఎన్నికల్లో గెలిస్తే స్వతంత్ర అభ్యర్థి రాజకీయ జీవితమే మారనున్నది. అనడంలో కొసమెరుపు.

### ఫార్మా కంపెనీలపై సీఎంకు

## ఎందుకంత ప్రేమ?

**జనాల కంటే మీకు ఫార్మా కంపెనీలే ముఖ్యమా..?**

**పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన**

**బాధితులతో ములాఖత్ అయిన బీజేపీ నాయకులు డీజే అరుణ, ఈటల రాజేందర్**



**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన

..మిగతా 2లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ముగిసిన ప్రచార హోరు

మొదటి పేజీ తరువాయి...

సిద్ధరామయ్య ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. విపక్షాల హయాంలో చోటుచేసుకున్న ఘటనలతో మహాయుతి సంకీర్ణ ప్రభుత్వంలో భాగమైన భాజపా వార్తాపత్రికల్లో ప్రకటనలు ఇచ్చింది. ముంబయి ఉగ్రదాడులు మొదలు కొవిడ్ కిట్ కుంభకోణం వరకు అనేక అంశాలను ప్రస్తావించింది. పాల్ఘర్‌లో సాధువుల హత్య, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీబీఐ విచారణ నిలివేసిన ఉద్ధవ్ ఠాక్రే, ముంబయి రైలు పేలుళ్లు, అంబానీ ఇంటికి బెదిరింపులు, అవినీతి ఆరోపణలతో పత్రికల్లో ప్రకటన ఇచ్చింది.ఇదే సమయంలో రాష్ట్రంలో మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతికి సంబంధించి ఎంవీఏ కూడా ప్రకటనలు ఇచ్చింది. హిట్ అండ్ రన్ కేసులు, మహిళలపై నేరాలు, నెరవేర్చని హామీలు, శివాజీ విగ్రహం ఏర్పాటులో అవినీతి, ప్రభుత్వ నియామకాల వంటి విషయాలను పేర్కొంది. మహారాష్ట్ర వ్యతిరేక పాలనకు ముగింపు పలకాలని ఓటర్లకు పిలుపునిచ్చింది. తమ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న గ్యారంటీ పథకాలకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ క్రమంలో మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఎన్నికల ప్రచార చివరి రోజు ఆయా పార్టీల అగ్రనేతలు ముమ్మరం ప్రచారం నిర్వహించారు. ముంబయి బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు మహారాష్ట్ర నుంచి తరలివెళ్లాయని ఆరోపించారు. ఎన్‌సీపీ(ఎస్‌పీ) అధినేత శరద్ పవార్.. పుణె, అహిల్యానగర్‌లో ప్రచారం చేశారు.

# హైడ్రా కొత్త అవతారం!

మొదటి పేజీ తరువాయి...

చెరువులను, కుంటలను, నాలాలను కాపాడడానికి రంగనాథ్ అనే ఐపీఎస్ అధికారిని నియమిస్తూ అసాధారణ అధికారాలతో స్వయం ప్రతిపత్తి గల" హైడ్రా అనే సంస్థను" ఏర్పాటు చేస్తున్నట్లు ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేసుకొని, హైడ్రాను ఏర్పాటు చేసిన విషయము తెలంగాణ ప్రజలకు విధితమే!!! తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మండలి తీసుకున్న నిర్ణయంతో రంగనాథ్ ఐపీఎస్ హైడ్రా" ఆరంభంలో శూరత్వం " అన్న చందంగా మూసీ నదీ పరివాహిక ప్రాంత భక్క చిక్కిన కుటుంబాల పై హైడ్రా విరుచుకు పడి, అక్రమ కట్టడాలు అంటూ కొన్ని వేల కుటుంబాల ఇళ్లను నేలమట్టం చేసి, రేవంత్ రెడ్డి సర్కార్ ముందు శబాష్ అనిపించుకుని, హైడ్రా ఐపీఎస్ రంగనాథ్ రాక్షస ఆనందం పొందిన విషయం మనం చూశాం. ఇదే హైదరాబాద్ చెరువులను, కుంటలను, నాలాలను అక్రమంగా కబ్జా చేసి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించిన బహుళజాతి పెద్దల భవనాల జోలికి వెళ్ళక, బక్క చిక్కిన కుటుంబాలను రోడ్డున పడేసిన హైడ్రా అధికారి రంగనాథ్ కు బీదల ఉసురు తగలక మానదని బక్క చిక్కిన కుటుంబాల, శాపనార్థాల ఆవేదన ను మనం వింటూ, చూస్తూ ఉన్నాం. అసలు వివరాలలోకి తొంగి చూస్తే తాజాగా సంగారెడ్డి జిల్లా పూర్వ పటాన్ చెరువు మండల, ప్రస్తుత అమీన్ పూర్ మున్సిపాలిటీ వందనపూర్ సర్వేనెంబర్ 848 లో రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేసారంటూ భారీ యంత్రాలతో, అధ్యాధునిక జెసిబిలతో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్రమ నిర్మాణాలు, కట్టడాలు అంటూ, పెద్ద ఎత్తున అన్నీ అనుమతులతో ఉన్న నిర్మాణాలను తాజాగా హైడ్రా అధికారులు కూల్చివేస్తున్న విషయం వెలుగులోకి తెస్తున్నాం. భారీ ఎత్తున హైడ్రా సిబ్బంది ప్రభుత్వ అధికార అండ దండలతో అక్రమ కట్టడాలు అంటూ కూల్చివేస్తున్న దృశ్యాలను ప్రభాత సూర్యుడు పత్రిక మీ ముందు ఉంచుతుంది. అసలు హైడ్రా ఏర్పడ్డది



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలలో చెరువులు, కుంటలు, నాలాలలో అక్రమంగా కబ్జా చేసి నిర్మించిన అట్టి కట్టడాలను తొలగించి, చెరువులను, కుంటలను, నాలాలను కాపాడడానికి ఏర్పాటుకు చట్టబద్ధంగా ఏర్పాటు చేయబడ్డ హైడ్రా అన్న విషయం అసెంబ్లీ సాక్షి గా ఏర్పాటు చేస్తున్నట్లు నిండు శాసన సభ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నమాట లను ప్రభాత సూర్యుడు ఈ సందర్భంగా గుర్తు చేస్తుంది. అంటే రాష్ట్ర ప్రభుత్వ భాష లో చెరువులు, కుంటలు, నాలాలు హైడ్రా అధికారుల దూకుడు తో తెలంగాణ లో ఉన్న అన్ని చెరువులు, కుంటలు, నాళాలలో అక్రమ నిర్మాణాలు తొలగించి నట్టు ,విముక్తి జరిగినట్లు గా హైడ్రా అధికారులు చిత్రీకరించి రోడ్ల పై భారీ యంత్రాలతో అక్రమ నిర్మాణాలు అంటూ అన్నీ అనుమతులు ఉన్న భవనాలను కూల్చడం పై రేవంత్ రెడ్డి ప్రభుత్వ పెద్దలు, హైడ్రా అధికారుల పై వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పక తప్పదు. కొంతమంది బాధితులు ప్రభాత సూర్యుడు పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ అసలు హైడ్రా అనే సంస్థ చెరువులు, కుంటలు, నాలాలను పై అక్రమంగా కబ్జా చేసిన అక్రమ కట్టడాలను తొలగించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిన సంస్థ అని అట్టి సమస్యను పక్కన పెట్టి, రోడ్డు పై అక్రమ కట్టడాలు అంటూ ఎటువంటి నోటీసులు ఇవ్వక ఏకపక్షంగా భారీ యంత్రాలతో కూల్చి వేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. చెరువుల, కుంటల, నాళాలను కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించడానికి ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన" హైడ్రా" ప్రభుత్వ నిబంధన లను పక్కదారి పట్టిస్తూ, ప్రభుత్వానికి చెడ్డ పేరు చేస్తున్న హైడ్రా పై బాధితులు న్యాయపోరాటం చేస్తామనడం గమనార్హం. ప్రభాత సూర్యుడు పత్రిక సైతం చెరువుల, కుంటల, నాలాల పై అక్రమ కట్టడాలను తొలగింపు కై ఏర్పాటైన హైడ్రా కొత్త అవతారం ఎత్తి, అత్యాధునిక యంత్రాలతో రోడ్ల పై పడి, అక్రమ కట్టడాలంటూ బలిసిన పెద్దలను వదిలి పెట్టి, బక్క చిక్కిన కుటుంబాలను ఆగ మాగం చేయడం ప్రభాత సూర్యుడు పత్రిక సైతం గర్విస్తుంది

# నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

## భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

## ఇదో మైలురాయి కానుందన్న మంత్రులు



**వరంగల్, (ప్రభాత సూర్యుడు):** వరంగల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన విజయోత్సవ సభకు భారీఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు సంబంధించి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్ బాబులు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ఈ సభ కాంగ్రెస్ పాలనలో ఓ మైలురాయి అన్నారు. మహిళాశక్తి సదస్సుతో సత్తాచాటుతామని అన్నారు. మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని మంత్రులు అన్నారు. ఇకపోతే ఓరుగల్లుకు మహర్దశ వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనకు ముందే నిధుల వరద పారింది. మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ, భూసేకరణ, విజన్-2041 వరంగల్ నూతన మాస్టర్ పాన్‌ను ఆమోదిస్తూ ఆదివారం సాయంత్రం జీవో జారీ చేశారు. గత మూడేళ్లుగా నిధులు లేక పెండింగ్‌లో ఉన్న వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిపాలన భవన నిర్మాణానికి రూ.32.50 కోట్లు కేటాయించారు. ఐదు అంతస్తులు, ఆధునిక హంగులతో భవన నిర్మాణం చేపడతారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనపై గ్రేటర్ వరంగల్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అప్రమత్తమైంది. హనుమకొండ బాలసముద్రంలో కాళోజీ కళాక్షేత్రం, హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేటు, ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల సభాస్థలి, కాజీపేట నుంచి హనుమకొండ వరకు ప్రధాన రహదారులకు మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు ఫాగింగ్ తదితర పనుల పురోగతిని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. సీఎం పర్యటన ముగిసే వరకు అన్ని విభాగాల వింగ్ అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులు నగరంలోనే ఉండాలని, సెలవులు లేవని కమిషనర్ ఆదేశించారు. వరంగల్ త్రినగరాల చుట్టూ ప్రతిపాదించిన ఇన్నర్ రింగురోడ్డు పొడిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఖమ్మం జాతీయ రహదారి నాయుడు పంపు కూడలి నుంచి ఖిలావరంగల్ కోట, స్తంభంపెల్లి శివారు మీదుగా నర్సంపేటరోడ్ జానిపీరీల నుంచి గొర్రెకుంట క్రాస్‌రోడ్, కీర్తినగర్ నుంచి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వరకు 8 కి.మీ. ఇన్నర్ రింగురోడ్డును పొడిగించారు. 200 అడుగుల రహదారి పనుల అంచనా వ్యయాన్ని రూ.50 కోట్ల నుంచి రూ.80 కోట్లకు పెంచారు. గతంలో సీఎం హామీల పథకం ద్వారా రూ.50 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించింది.

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

మొదటి పేజీ తరువాయి...

భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు. సీఎం నియోజకవర్గంలో తొమ్మిది నెలలుగా గొడవలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎకరానికి రూ.60-రూ.70లక్షల విలువైన భూమికి రూ.10లక్షలు ఇస్తామంటున్నారని.. లగచర్ల అర్ధరాత్రి మహిళలనీ చూడకుండా దాడులు చేశారన్నారన్నారు. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని.. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కొడంగల్ దమనకాండపై ఎందుకు మాట్లాడరు ? మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో ఈ విషయం లేవనెత్తుతాం.. పార్లమెంట్‌లోనూ ఈ విషయం మాట్లాడాలని కోరుతామన్నారు. లగచర్ల బాధితుల తరపున ఢిల్లీకి బీఆర్ఎస్ శ్రేణులందరికీ ధన్యవాదులు చెబుతున్నానన్నారు. న్యాల్‌కల్‌తో పాటు పలుచోట్ల భూముల విషయంలో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారని.. కందుకూరు, యాచారంలో పర్యటించి రైతుల్లో కాంగ్రెస్ నేతల్లో విషం నింపారన్నారు. అదే 14వేల ఎకరాల్లో ఫోర్త్‌సిటీ, ఫార్మా విలేజీలను ఏర్పాటు చేస్తున్నారని, భూములు ఇవ్వకపోతే తొక్కుతామని సీఎం సోదరుడు అంటున్నాడని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇంత ఆందోళన జరిగితే రేవంత్ మహారాష్ట్రలో ప్రచారం చేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపుతున్నందుకు రేవంత్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఉద్దేశం మాకు లేదన్నారు.

# మహారాష్ట్రను దోచుకునేందుకు పెద్ద ప్లాన్

## ఇద్దరు గుజరాతీలను నమ్మకుంటే జరిగేది అదే

## తెలంగాణలో అన్ని గ్యారెంటీలు అమలు చేస్తున్నాం

## ఇక్కడా కాంగ్రెస్ కూటమి గెలిస్తే పథకాల అమలు

## పుణెలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

**పుణె, (ప్రభాత సూర్యుడు):** ఇద్దరు గుజరాతీలు దేశంలోనే రెండో అతిపెద్ద రాష్ట్రమైన మహారాష్ట్రను దోచుకునేందుకు ప్లాన్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 11 ఏండ్లలో మహారాష్ట్రకు మోదీ సర్కారు చేసిందేవిరీ లేదని అన్నారు. ఒకప్పుడు అంబానీ, అదాని కోసం పనిచేసేవారని, ఇప్పుడు కేవలం అదానీ కోసమే పనిచేస్తున్నారంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ లలో గ్యారెంటీలన్నీ అమలు చేశామని పునరుద్ఘాటించారు. మహారాష్ట్ర ప్రచారంలో భాగంగా పుణెలో ఆయన విరీడియాతో మాట్లాడారు. దేశ ఆర్థిక రాజధాని ముంబై అడ్డాగా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. మోదీ.. కోవర్ట్ ఆపరేషన్ తో మహారాష్ట్రను విద్రోహుల అడ్డాగా మార్చారని అన్నారు. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ఓ కమిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్ వస్తే తాను సచివాలయంలో కూర్చోబెట్టి ప్రతి విషయాన్ని గణాంకాలతో సహా వివరించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తప్పుని నిరూపిస్తే క్షమాపణ కోరుతానని అన్నారు. మోదీ ప్రధానమంత్రి అయ్యాక కార్పొరేట్ కంపెనీల అప్పులు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారని, తాము రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని, శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌కు మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోదీకి గులాంగా మారారని ఆరోపించారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులామయ్యారన్నారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహుల్కైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. 12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని, ఇది ఎన్నిక కాదని, ధర్మయుద్ధమని అన్నారు. ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ వాట్సాప్ యూనివర్సిటీలో బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. హిమాచల్ ప్రదేశ్‌లో 95 శాతానికిపైగా ప్రజలు హిందువులు.. వారు బీజేపీకి ఓటు వేయలేదని అన్నారు. మహారాష్ట్ర ప్రజలు కూడా కాంగ్రెస్ ను ఆదరిస్తారనే



సంపూర్ణ విశ్వాసం తనకు ఉందని చెప్పారు.తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణెలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు? అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం? ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం? 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిరది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం. పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామీ ఇచ్చారు.. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటదని తెలిసినా ఇచ్చారన్నారు. ఈ రోజుతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున మోడీ.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా?అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న
# మాజీ మంత్రి కైలాష్ గహ్లోట్

**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆప్‌లో కీలక నేత కైలాశ్ గహ్లోట్ ఈ రోజు (సోమవారం) బీజేపీలో జాయిన్ అయ్యారు. ఢిల్లీ రవాణా శాఖ మంత్రిగా పని చేసిన గహ్లోట్ ఆదివారం ఆప్ ప్రాథమిక సభ్యత్వంతో పాటు మంత్రి పదవికి రాజీనామా చేసి కేజ్రీవాల్‌కు లేఖ పంపారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వం తీర్చలేని హామీలు ఇస్తోందని ఆరోపించారు. బీజేపీలో కైలాష్ గహ్లోట్ ఈ సందర్భంగా ఇది నాకు సులభమైన నిర్ణయం కాదన్నారు. అన్నా హజారే ఉద్యమం చేసే సమయంలో నేను ఆప్‌లో ఉన్నాను.. ఎమ్మెల్యే, మంత్రిగా ఢిల్లీకి నావంతు సేవలు అందించానని పేర్కొన్నారు. ఇక, నేను బీజేపీలో చేరడం రాత్రికి రాత్రి తీసుకున్న నిర్ణయమని కొందరు భావిస్తున్నారు.. అలాగే, ఒత్తిడి వల్లే కమలం గూటికి వచ్చినట్లు ఆరోపిస్తున్నారు.. ఒత్తిడి వల్ల ఎప్పుడూ ఏ నిర్ణయం తీసుకోలేదని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా.. లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొని.. జైలుకు వెళ్లి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రజలు మళ్లీ తను మంచి వాడిని అనే సర్టిఫికెట్ ఇచ్చే వరకూ పదవిలో ఉండబోనని ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో అతిషిని ముఖ్యమంత్రిగా చేసిన తర్వాత.. కైలాశ్ అసంతృప్తికి కారణం కావొచ్చనే అభిప్రాయం వ్యక్తమైతుంది.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలు
# ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్‌కి వినతి పత్రం.. ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేత

**కల్లూరు - ప్రభాత సూర్యుడు:** తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ కి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఈ ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 ఐదు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు.

1) ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలి.
2) ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలి.
3) ప్రజలందరికీ ఉపాధిని కల్పించాలి.
4)అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం భూమిని ఇవ్వాలి.
5) అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదులు ఇల్లు నిర్మించాలి.

ఐదు పథకాలకు మహాత్మ పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కాన్షీరామ్ మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో సామాజిక సాంస్కృతిక ఆర్థిక మార్పు ను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మేడి బసవయ్య మహారాజ్ మాదిగ జాగృతి సంఘం జిల్లా బాధ్యులు శివన్ మహారాజ్ నాయకులు కాంతారావు కార్తిక్ మానస తదితరులు పాల్గొన్నారు.





## వామపక్షాల పార్టీ కార్యాలయాలు ఉద్యమ కేంద్రాలు కావాలి

### మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** చిలుకూరు మండలం నారాయణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కీసర గాంధీ స్మారక భవన్(సిపిఐ కార్యాలయం) ను ప్రారంభించిన అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నారాయణపురం గ్రామంలో పేద,మధ్యతరగతి ప్రజల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమికి పట్టాలు ఇవ్వాలని కేసరి గాంధీ నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్వహించి ఆ పట్టాల సాధనలో గుండాల చేతిలో హత్య గావించబడ్డారని, సుమారు 200 పైగా పేద కుటుంబాలకు ఇడ్లు నిర్మించి ఇవ్వడంలో కీసర గాంధీది ప్రధాన పాత్ర అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లావుల రాములు, మేగల శ్రీనివాసరావు. ధనుంజయ నాయుడు, పోకల వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, నంద్యాల రామిరెడ్డి, శాఖ కార్యదర్శి కందుకూరి శ్రీను, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## పాలే అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 12 వేల రూపాయలు విరాళంగా అందజేసిన గంద్ర యాదగిరి

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** చిలుకూరు మండలం పాలే అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 12 వేల రూపాయల విలువ చేసే నాలుగు టీచింగ్ టేబుల్స్ ను విరాళంగా అందజేసిన గంద్ర యాదగిరిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.నరసింహారెడ్డి చైర్మన్ నాగలక్ష్మి, ప్రసాద్, అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వీరబాబు, వీరస్వామి, కాశీనాథం, శాంత కుమారి, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేసినారు.

## ఆ ఇద్దరు తెలంగాణ రాజకీయాలను
# భ్రష్టు పట్టించారు



మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ బూత్ కమిటీ లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22 న ఢిల్లీలో జరిగే సమావేశంలో మండల, జిల్లా ఎన్నికల తేదీలు ఖరారు అవుతాయని తెలిపారు. వచ్చే నాలుగేళ్లు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో ఉంటూ పోరాడాలన్నారు. బీఆర్ఎస్ లాగానే కాంగ్రెస్ వ్యవహరిస్తుంది.. రెండింటికీ తేడా లేదా? అని ప్రశ్నించారు. అదే అవినీతి, అదే గాలిమాటలు ప్రజలు విసిగిపోతున్నారని అన్నారు. వ్యక్తులను విమర్శించడమే రాజకీయం అనుకుంటే తెలంగాణకు ఇబ్బంది అని సూచించారు. సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత దిగజారుడు రాజకీయాలను తెలంగాణ సమాజం యాక్సెప్ట్ చేయదన్నారు. జుగుప్స కరంగా, రాజకీయాలంటే అసహ్యించుకునే విధంగా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ శుద్ధ పూస లెక్క మాట్లాడుతుంది ఏమీ చేశారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి యే మొఖం పెట్టుకుని వెళ్తున్నారు. సిగ్గుండాలి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ ఇస్తున్న యాడ్ లని చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్ధాలు అని కీలక వ్యాఖ్యలు చేశారు. నేను ఎవరికీ గులాం ని కాదు భారతీయులకు గులాంని అన్నారు. ఇటలీ దేశం నుండి వచ్చిన నేతకు మీరు గులాం అన్నారు. తెలంగాణకు విమోచన చేసిన సర్దార్ పటేల్ పుట్టిన గడ్డకు గుజరాత్ కి గులాంనే అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన గుజరాత్ గడ్డకి నేను గులాంను అన్నారు. ఇప్పటి వరకు రైతుల రుణమాఫీ చేయలేదన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తానన్న హామీలు 340 రోజులు అవుతున్న చేయలేదన్నారు. ఉపన్యాసాలు ఇచ్చేటప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి తెలియదా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. పెన్షన్ ఒక రూపాయి పెంచలేదు ఒక్కరికి కొత్తగా పెన్షన్ ఇవ్వలేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒకటి అనడానికి బీఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలని తెలిపారు. వాళ్ళు వాళ్ళు ఒకటి కలిసి మంత్రి వర్గాల్లో పనిచేసారన్నారు. కాంగ్రెస్ మాట్లాడిన, బీఆర్ఎస్ మాట్లాడిన.. బీజేపీ గురించే మాట్లాడుతున్నాయన్నారు. బీజేపీ లేకుండా తెలంగాణ రాజకీయాలు లేవు భవిష్యత్ బీజేపీ దే అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పై ఆలోచన చెయ్యాలన్నారు. అబద్ధాలతో, ఆర్ఆర్ టాక్స్ తో సీఎం రేవంత్ రెడ్డీ సంవత్సరం గడిపారన్నారు. చెట్ల మీద విస్తరులు కుడుతున్నారని తెలిపారు. తెలంగాణ సమాజాన్ని తాకట్టు పెట్టి బీఆర్ఎస్ అప్పు చేసిందన్నారు. నేనేమన్నా తక్కువ తిన్నానా అని అప్పుల కోసమే ఒక టాస్క్ ఫోర్స్ నీ ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కమిషన్ ల కోసం గత ప్రభుత్వం లెక్కనే ఈ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ ను కాపాడుకోవాల్సిన బాధ్యత, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేసే పార్టీ బీజేపీ అని తెలిపారు. బీజేపీ కి 36 శాతం, 76 లక్షల ఓట్లు వస్తాయని ఎవరు ఊహించలేదన్నారు. తెలంగాణను మద్యం, అప్పుల, ఏటీఎం రాష్ట్రంగా మార్చి వేశారన్నారు. ఎక్కడ చూసిన కుంభకోణం అని తెలిపారు. కాంట్రాక్టర్ లు వచ్చే పరిస్థితి లేదు కుటుంబ సభ్యులను పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. కమిషన్ లు ఇచ్చే కాంట్రాక్టర్ లు మాత్రమే తెలంగాణలో ఉన్నారన్నారు. జెన్యూన్ కాంట్రాక్టర్ లు లేరు.. ఇది చాలా ప్రమాదకర పరిస్థితి అన్నారు.

## ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కి దాతల సహకారం

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** మండల పరిధిలోని బేతవోలు గ్రామానికి చెందిన సాయిలి నవీన్ వర్మ (పూర్వ విద్యార్థి) వారి నాన్న సాయిలి గురుస్వామి జ్ఞాపకార్థం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి 10 వేల రూపాయల విలువగల ఆఫీస్ టేబుల్, చైర్స్ ను ప్రిన్సిపాల్ బోళ్ల సత్యనారాయణ రెడ్డి, కరస్పాండెంట్ బి ఉపేంద్ర కన్నయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్, వీరభద్రం, పుష్పవతి, సుహాసిని, సరిత, వెంకటరమణ, మీరా బేగం తదితరులు పాల్గొన్నారు.

## సొంత నియోజకవర్గంలోనే భూములు లాక్కున్నాడంటే
# సీఎం ఎంత దుర్మార్గుడో తెలుస్తుంది

### రైతుల జీవనాధారాన్ని గుంజుకుంటే ఏలా బతుకుతారు?
### మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకుతున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలోతు కవితతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. గత 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని లగచర్ల రైతులు చెబూతునే ఉన్నారని సత్యవతి రాథోడ్ అన్నారు. భూములు తీసుకుంటామంటే ఆవేశంలో కొంతమంది దాడి చేశారని చెప్పారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారని.. కొట్టారని.. బూతులు తిట్టారని అన్నారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని.. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారని చెప్పారు. మళ్లీ ఏం చేస్తారోనని ఇప్పటికీ భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ధర్మ పోరాటానికి అండగా ఉండాలని రైతులు అన్ని పార్టీల నాయకులను కోరారని సత్యవతి రాథోడ్ తెలిపారు. బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ కూడా పోలీసులు గ్రామంలోకి వచ్చి ఇంకా అరెస్ట్ లు చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు ఉరి శిక్ష పడుతుందని రేవంత్ రెడ్డి సోదరుడు బెదిరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ భూములు గుంజుకుంటామని చెబుతున్నాడని మండిపడ్డారు. ఢిల్లీలో మాత్రమే న్యాయం జరుగుతుందని భావించి ఇక్కడకు వచ్చామని తెలిపారు. జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలిసి పోలీసులు చేసిన అఘాయిత్యాలపై వివరించామని స్పష్టం చేశారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ, మహిళ కమిషన్ ను కూడా కలుస్తామని వెల్లడించారు. న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని అన్నారు.. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే అని.. ఆమె మాకు సమయం ఇస్తే వారికి కూడా ఈ సంఘటనను వివరిస్తాని తెలిపారు. కొద్ది రోజులుగా బాధితుల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని అన్నారు. లగచర్ల బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. తండ్రుల వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారని మాలోతు కవిత అన్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించిందని.. దాన్ని కాదని గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడని మండిపడ్డారు.

## మాజీ మంత్రి హరీశ్‌రావు
# నా ఫోన్ ట్యాప్ చేశారు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన చక్రధర్‌గౌడ్

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌పై గతంలో డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసిపికి చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అలర్ట్ మెసేజ్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై గతంలో రెండుసార్లు పోలీసులు విచారణ చేశారు. బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సోమవారం మరోసారి విచారణకు రావాలని పోలీసులు ఆదేశించడంతో జూబ్లీహిల్స్ ఏసిపి ముందు చక్రధర్ గౌడ్ విచారణకు హాజరయ్యారు. ఆయన వద్ద ఉన్న ఆధారాలను పోలీసులు పరిశీలించి విచారణ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్.. కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని, తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు ఆపిల్ కంపెనీ ద్వారా తనకు అలర్ట్ మెసేజ్ వచ్చిందని, దీనిపై గతంలో డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. గంటన్నర పాటు పోలీసులు విచారణ జరిపి.. స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారన్నారు. అప్పటి టాస్క్ ఫోర్స్ డిసిపి రాధా కిషన్ రావు బీఆర్ఎస్ పార్టీలో చేరి హరీష్ రావుకు సరెండర్ అవ్వాలని... లేకపోతే అక్రమ కేసులు పెడతామని బెదిరింపులకు దిగారన్నారు. తన వ్యక్తిగత ఫోన్‌తో పాటు తన భార్య, డ్రైవర్, తమ కుటుంబ సభ్యుల ఫోన్లు అన్ని ట్యాపింగ్ చేశారని పేర్కొన్నారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని, మేము చెప్పినట్లు వినకపోతే తన కుటుంబాన్ని అంతం చేస్తామంటూ అప్పటి ట్రాన్స్‌పోర్టు డిసిపి రాధా కిషన్ రావు బెదిరింపులకు దిగారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై హైకోర్టులో పిటిషన్ వేసి పోరాటం చేస్తున్నానని, న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టులో కూడా పిటిషన్ వేసి పోరాటం చేస్తానని చక్రధర్ గౌడ్ స్పష్టం చేశారు. కాగా ఫోన్ టాపింగ్ కేసులో రాధాకృష్ణన్ రావు, భుజంగరావు బెయిల్ పిటిషన్‌పై సోమవారం హైకోర్టు విచారణ జరగనుంది. ఇప్పటికే రెండు సార్లు బెయిల్ పిటిషన్ నాంపల్లి కోర్టు కొట్టివేసింది. భుజంగరావు, రాధాకృష్ణన్ రావులు ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్న విషయం తెలిసిందే. కాగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శనివారం పోలీసుల విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ నేతృత్వంలోని బృందం ఆయనను విచారించింది. విచారణ సాంతం మాజీ అదనపు ఎస్పీ తిరుపతన్న కాల్ లిస్ట్ చుట్టూ తిరిగింది. "మీరు తిరుపతన్న మొబైల్ ఫోన్‌కు రెండు ఫోన్ నంబర్లు పంపించారు. వాటిని ఎందుకు పంపారు.." అని ప్రశ్నించినట్లు తెలిసింది. రెండు గంటల పాటు విచారణ కొనసాగింది. కాగా.. ఈ కేసులో ఇటీవలే మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించిన విష యం తెలిసిందే.. లింగయ్య ఇచ్చిన రెండు నంబర్లను తిరుపతన్న ట్యాప్ చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులు మదన్‌రెడ్డి, రాజ్‌కుమార్ ఫోన్లను తిరుపతన్న ట్యాప్ చేసినట్లు నిర్ధారణ కావడంతో.. పోలీసులు లింగయ్యను మరోమారు విచారించే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు, ఓ పారిశ్రామికవేత్తను పోలీసులు విచారించనున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు నమోదైన తర్వాత.. ఎఫ్ఎస్ఎల్ నివేదిక రావడంతో.. అధికారులు తిరుపతన్న కాల్‌డేటా ఆధారంగా ముందుకు సాగుతున్నారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసి.. ఆ తర్వాతే భారత్‌కు వచ్చే యోచనలో ఉన్నట్లు పోలీసువర్గాలు చెబుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్‌కు ఇజ్రాయెల్ నుంచి ప్రత్యేక పరికరం (షార్ట్ రేంజ్ బగ్) తెప్పించిన రవిపాల్‌ను మరోసారి విచారించేందుకు దర్యాప్తు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## కడియం శ్రీహరిని పర్వతగిరికి పంపించే వారకు నిద్రపోను: తాటికొండ రాజయ్య

**స్టేషన్ ఘన్‌పూర్, (ప్రభాత సూర్యుడు):** నియోజకవర్గంలో నువ్వైనా ఉండాలి.. నేనైనా ఉండాలని కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య స్పందించారు. కడియం సవాలును స్వీకరిస్తున్నానని చెబుతూ ఒక వీడియోను రిలీజ్ చేశారు. కడియం శ్రీహరి స్థానికేతరుడు అని.. ఆయన్ను పర్వతగిరి పంపించే వరకు నిద్రపోనని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో నువ్వో నేనో మిగలాలని కడియం శ్రీహరి అంటున్నాడని.. ఆయన ఎక్కడ కూడా తనకు పోటీ రాలేదని రాజయ్య అన్నారు. తాను వరుసగా నాలుగుసార్లు గెలిచానని గుర్తుచేశారు. కడియం శ్రీహరి ప్రజా నాయకుడు కాదని.. రాజకీయ నాయకుడు మాత్రమేనని విమర్శించారు. కడియం స్థానికేతరుడు అని.. ఆయన్ను తప్పకుండా తరిమికొడతానని అన్నారు. కడియం శ్రీహరి విసిరిన సవాలును స్వీకరిస్తున్నా అని తాటికొండ రాజయ్య అన్నారు. ' నేను ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా.. ఇక్కడే ఉంటా.. రేపు ఛస్తే ఇక్కడే నన్ను బొంద పెడతారు. ' అని చెప్పారు. కానీ నిన్ను స్థానికేతరుడిలాగే గుర్తిస్తారని కడియం శ్రీహరిని ఉద్దేశించి రాజయ్య పేర్కొన్నారు. ఆయన్ను పర్వతగిరికి పంపించే వరకు నిద్రపోనని స్పష్టం చేశారు. సత్యహరిశ్చంద్రుడిలా నీతిమంతుడినని కడియం శ్రీహరి డబ్బా కొట్టుకోవడం సిగ్గు చేటు అని రాజయ్య విమర్శించారు. ఆయన అనేక అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అవినీతి తిమింగలంలా అయ్యాడని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కడియం శ్రీహరి రూ.100 కోట్లు ఖర్చు చేశారని తెలిపిన ఆయన.. ఆ 100 కోట్లు ఎక్కడివని ప్రశ్నించారు.

## వాహన వినియోగదారులకు శుభవార్త

**ఇవి వాహనాలతో తగ్గనున్న భారం**

**ఎలక్ట్రిక్ వాహనాలతో పెరగనున్న మైలేజీ**

తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మకనిర్ణయం తీసుకుంది. ఇవి వాహనాలను ప్రోత్సహించడం ..తద్వారా కాలుష్యానికి కళ్లెం వేయడం వంటి బృహత్తర నిర్ణయం ప్రకటించింది. దీంతో వాహన కొనుగోలుదారుకలు కూడా భారీ ఊరట దక్కనుంది. అలాగే కాలుష్యం కూడా తగ్గనుంది. ఢిల్లీలోఅనుసరిస్తున్న ఈ విధానంతో మనకు మేలు జరుగనుంది. ఎలక్ట్రిక్ వెహికిల్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ పాలసీ 2020-2030 పేరుతో కాలుష్య నియంత్రణ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ప్రమాదాల నివారణ, కాలుష్య నియంత్రణకు ఈ విధానం తెచ్చింది. జీవో నెంబర్ 41 ద్వారా తీసుకొచ్చే ఈ విధానం 2026 వరకు అమల్లో ఉంటుంది. తెలంగాణను కాలుష్యరహితంగా మార్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. విద్యుత్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడానికి భారీగా రాయితీలు ఇస్తోంది.

తెలంగాణలో విద్యుత్‌తో నడిచే టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్పోర్ట్, బస్సులకు వంద శాతం పన్ను రాయితీ ఇవ్వనున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రద్దుచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం కూడా విద్యుత్ వాహనాలను రోడ్లపైకి భారీగా తీసుకురానుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో దాదాపు 3 వేలకుపైగా ఈవీలను ప్రవేశపెట్టనుంది. ఎలక్ట్రిక్ వెహికల్స్ ద్వారా కాలుష్యం తగ్గడమే కాకుండా వినియోగదారుల డబ్బులు కూడా ఆదా ఆవుతాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కొత్తగా తీసుకొచ్చిన ఈ ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 31 డిసెంబర్ 2026 వరకు అమలులో ఉంటుంది. రాష్ట్రంలో 15 సంవత్సరాల దాటిన వాహనాలు స్క్రాప్ చేయాలని చెప్పామని అందుకు తగ్గట్టుగానే జిల్లాల్లో ఆటోమాటిక్ టెస్టింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాలం చెల్లిన వాహనాలతో కాలుష్య మాత్రమే కాకుండా ప్రమాదాలు పెరిగి పోతున్నాయి. ఇలాంటివి తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 12 లక్షలు ఉన్నట్టు గుర్తించారు. ఇందులో 75 శాతం టూ వీలర్స్ ఉన్నాయని తెలిపారు. వాటిని కచ్చితంగా స్క్రీప్ చేయాల్సిందేనన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీతో అనేక ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. గతంలో ఉన్న నియంత్రణలు ఎత్తేయడంతో ప్రజలు కూడా ఈవీలను కొనేందుకు ముందుకు వస్తారని భావిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజులు, రోడ్డు టాక్స్, రెట్రో ఫిట్మెంట్ ఇన్సెంటివ్‌లు కూడా ఇవ్వబోతోంది. టూ వీలర్లు నుంచి 4 వీలర్లు, కమర్శియల్ వెహికల్స్, టాక్సీలు, టూరిస్టు క్యాబ్‌లు, సొంత కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, బస్సులు వంటి దాదాపు పది రకాల వాహనాలకు 100శాతం రోడ్ టాక్స్, రిజిస్ట్రేన్ ఫీజు, లైఫ్ ట్యాక్స్ పూర్తిగా మినహాయింపు ఇస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం రూ. 469కోట్ల వరకు వినియోగదారులకు పన్ను మినహాయింపులు లభించింది. ఇందులో అందులో రూ.300 కోట్లు ఈవీలదే. దీన్ని మరింతగా ప్రోత్సహించేందుకు పది రకాల వాహనాలకు పన్ను రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో పెరిగిన ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు అనుగుణంగానే ఛార్జింగ్ పాయింట్స్ కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. వాహన సారథిలో తెలంగాణ చేరుతుందన్నారు. వాహనదారులు పొల్యూషన్ టెస్ట్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్న ఆయన... లైసెన్స్ రోడ్ సేఫ్టీపై ఇచ్చే ముందే అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.

## జనాభా పెరుగుదలతో వనరుల కొరత!



జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి. దీనిలో నియంత్రణఅన్నది ఉండరాదు. దీనికితోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగా మారింది. నిరుద్యోగం పెరిగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా.రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది. జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యసమితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్దుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్ల లో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్ధిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినడా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ద ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఇందుకు చట్టం చేసి ముందుకు సాగితేనే దేశం పురోగమించగలదు. యువతను ఇందుకు అనుగుణంగా చైతన్యం చేయాలి.

## డీఎస్సీ నిరుద్యోగులకు మరింత ఎదురుచూపు

**వర్గీకరణ తీర్పు అమలు చేసే పనిలో ప్రభుత్వం.. వర్గీకరణ తేలాకే నోటిఫికేషన్ ఇచ్చే ఛాన్స్**



ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు మరింత ఎదురుచూపు తప్పేలా లేదు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగగా ముందుకు వెళ్లాల్సి ఉండడంతో తో డీఎస్సీ ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నోటిఫికేషన్ నుంచే వర్గీకరణ తీర్పు అమలు చేయాలని వచ్చిన విజ్ఞప్తితో దీనిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా నోటిఫికేషన్ వేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయాలని చూస్తోంది. అందుకే ఆలస్యమవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదవీ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ ÷ల్‌పై సంతకం చేశారు. అయితే ముందుగా టెట్ నిర్వహించాలని చాలా మంది అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం చేసి ముందుగా టెట్ నిర్వహించారు. ఈ మధ్య ఆ పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేశారు. ఇప్పుడు నోటిఫికేషన్ వేసే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. లేకుంటే వచ్చే డీఎస్సీ నాటికి తామంతా నష్టపోతామంటూ చాలామంది ఎస్సీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఓ ప్రత్యేక కమిషన్‌ను వేసింది. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను నియమించింది. రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ నివేదిక వచ్చిన తర్వాతే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి కొత్త ఉపాధ్యాయులతో స్కూల్స్ ప్రారంభిం చాలని ప్రభుత్వం భావిస్తోంది. కాస్త ఆలస్యమైనా సరే అనుకున్నట్టుగానే పక్రియ పూర్తి అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ ఇవ్వాలని నిర్ణయించింది. విలైతే సభలో ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈ మధ్య కాలంలో పదే పదే డీఎస్సీ అంశాన్ని ప్రతిపక్షాలు ప్రస్తావిస్తున్నాయి. వీలు చిక్కినప్పుడల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. అయితే తాము ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వస్తుందని మంత్రి లోకేష్ పదే పదే చెబుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని అంటున్నారు. ముందు నుంచి అదే చెబుతున్నామని దానికి కట్టుబడి ఉన్నామని వివరిస్తున్నారు. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. పెన్షన్ ఇవ్వడం అన్నది హక్కు అన్నారు. దీనిని ఇప్పుడు ఏవేవో కారణాలు చూపి ఆపడం సరికాదన్నారు. గత జగన్ ప్రభుత్వం చెబుతున్న జిపిఎస్‌ను అంగీకరించ బోమని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క డిఎస్‌సి కూడా ఇవ్వలేదని, ఇప్పుడు ఖాళీలను గుర్తించి అన్నీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబిస్తోన్న ఏకపక్ష ధోరణిని విడనాడాలన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, పోలీసులు, డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 60 నుండి 62 సంవత్సరాల కాల పరిమితి పెంపును ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, గురుకుల ఉపాధ్యాయులు, గ్రంథాలయ శాఖ ఉద్యోగులు, యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగులకూ వర్తింపజేయాలని కోరారు.

Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad - 500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505,
Rangareddy District/Hyderabad City, Telangana. E-mail:upendrabbk@gmail.com RNI: TELTEL12215